03ATP20_03ATP20.qxd 20-03-2025 PM 11:45 Page 1



# కార్మికులు అప్రాన్ వేసుకుంటేనే విధులకు రండి

## -మెయిన్ రోడ్లల్లో ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోండి - కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 20 ప్రభాతవార్త

పారిశుద్ధ కార్మికులు అప్రాన్ వేసుకుంటేనే విధులకు రావాలని, మెయిన్ రోడ్లల్లో ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోవాలని లేకుంటే విధులకు రావద్దని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి కార్మికులను హెచ్చరించారు. గురువారం ఆయన పారిశుద్య పర్యవేక్షణలో భాగంగా తెల్లవారు జామున రెండవ సర్కిల్ మస్టర్ (హాజరు)ను పరిశీలించారు. అదేవిధంగా ఐదవ ట్యాంక్ వద్ద వాటర్ ట్యాంకర్ డ్రైవర్తో మాట్లాడుతూ డివైడర్లో వున్న చెట్లు, మొక్కలు ఎండిపోకుండా నీరు వేయాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం సప్తగిరి, టవర్క్లాక్, పాతవూరు వంటి ప్రధాన రహదారుల్లో చెత్తను శుభ్రం చేసేటప్పుడు వాహనాలు వెళుతుంటాయని, కొందరు అతివేగంగా వెళ్లడం మనకు తెలిసిందేనన్నారు. ఇలాంటి సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వం అందజేసిన అప్రాన్ (ఎరుపు కలర్ గౌన్లు) వేసుకుంటే వాహనదారులు జాగ్రత్త పడుతారని, మీరు రోడ్డులో కిందికి చూసుకుంటూ చెత్తను శుభ్రం చేస్తుంటే వారికి యూనిఫామ్ వేసుకొంటేనే కనబడుతుందన్నారు. యూనిఫాం వేసుకోకుంటే విధులకు హాజరుకావద్దని, ఈ మేరకు సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మురికికాల్వల్లో పూడిక తీసే సమయంలో చేతులకు గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే అంబేద్కర్ నగర్ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, ప్రాంతంలో ఇక్కడ చాలా మంది మున్సిపల్ కార్మికులు నివాసాలు వున్నారని మీ ప్రాంతంలో కూడా చాలా పరిశుభ్రతగా వుంచుకోవాలన్నారు. అనంతరం శారదానగర్, నవోదయ కాలని, హౌసింగ్ బోర్డు, విద్యుత్నగర్, అరవిందనగర్ ప్రాంతాలను పరిశీలించి, రోడ్లు, మురికికాల్వలు పరిశుభ్రంగా వుండేలా చూడాలని పారిశుద్ధ్య పర్యవేక్షకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ప్రాంతంలో కార్పొరేటర్ సాకే చంద్రలేఖ కమిషనర్తో కలిసి తమ సమస్యలను వివరించారు. అలాగే ఆరోగ్య అధికారి విష్ణు మూర్తి, శానిటరి ఇన్స్పెక్టర్లు వెంకటేష్, నాగేంద్ర, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



డ్రైనేజిని పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి, కార్పొరేటర్ చంద్రలేఖ తదితరులు

# రేపు, ఎల్లుండి ఏఐటియుసి నిర్వహించే శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

## -జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపు

అనంతపురం మార్చి 20 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో ఈ నెల 22,23న ఏఐటియుసి నిర్వహించే శిక్షణాతరగతులను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నీలం రాజశేఖర్రెడ్డి లోని ఆ యూనియన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక, ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన కోసం ఈ శిక్షణ తరగతులు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణాతరగతులను అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామ సమీపంలో వున్న శ్రీకృష్ణ గార్డెన్స్లో నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జగదీష్తో పాటు ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకటరామారావు, సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యద ర్శులు జాఫర్, వేమయ్య యాదవ్ తదితరుల తో పాటు ఏఐటియుసి, సిపిఐ నాయకులు హాజరౌతున్నారన్నారు. అసంఘటిత కార్మికుల పరిరక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణుడు, నగర అధ్యక్షుడు చిరంజీవి,తో ఆటో, మెడికల్, పురపాలక కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటియుసి నాయకులు

# వక్ఫ్ సవరణ బిల్లుతో మైనార్టీ హక్కులను కాలరాయడమే.

## రంజాన్ వచ్చింది రంజాన్ తోఫా ఎక్కవైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్

అనంతపురం సిటీ, మార్చి 20 ప్రభాతవార్త

అనంతపురం. వక్స్ సవరణ బిల్లు 2024 అమలు అయితే మైనార్టీ హక్కులను కాలరాయడమేనని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ పేర్కొన్నారు.వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నియాజ్ ,మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి లు రహంతుల్లా,తబ్రేజ్, మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు మన్సూర్ బాషా లతో కలసి జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ మాట్లాడుతూ వక్స్ సవరణ బిల్లును బలవంతంగా మైనార్టీలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఈ బిల్లు అమలు అయితే వక్స్ ఆస్తులపై ఇతర మతస్థులకు కూడా హక్కులు కలిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మా పార్టీ ఎంపీలచేత పార్లమెంట్,రాజ్యసభలో వ్యతిరేకించారని,ఇతర రాష్ట్రాలలో అసెంబ్లీలలో తీర్మానం చేశారని,టీడీపీ నేతలు సైతం వ్యతిరేకంగా నిలబడాలని డిమాండ్ చేశారు.అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హజ్ యాత్రకు వెళ్లే రాష్ట్రంలోని ముస్లింలు విజయవాడ నుండే వెళ్లే అవకాశం కల్పిస్తే కూటమి ప్రభుత్వం ఆ అవకాశాన్ని రద్దు చేసినా మైనార్టీ మంత్రి ఫరూక్ కానీ,టీడీపీలోని మైనార్టీ నేతలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఎన్నికల ప్రచారంలో రంజాన్ తోఫా గురించి మాట్లాడిన టీడీపీ నేతలు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ తోఫా గురించి మాట్లాడటం లేదు ఎందుకని ఆయన ప్రశ్నించారు.నగర పాలక సంస్థ లో 45 మంది వైసీపీ కార్పొరేటర్లే ఉన్నారని, మేయర్ పై అవిశ్వాసం అన్నది పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని,రాష్ట్ర అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలు పాటిస్తామని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న వైసీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,

# మాదిగ జాతి ఉన్నంతవరకు చంద్రబాబు వెంటే ఉంటాం

## - 30ఏళ్ల కలను సహకారం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

## - ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ఆమోదం హర్షాతిరేకాలు

అనంతపురం అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

గత 30 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేసినా సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యమైందని జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వన్నూరప్ప, ఎస్సీ సెల్ నగరఅధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి ఎస్సీసెల్ నాయకుడు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పూజారి చెన్నకేశవులు ఇతర నాయకులు అన్నారు. శాసనసభ, శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు వారు అర్బన్ టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీలో వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్కు కృతజ్ఞతలు తెలిపారు. దళితులకు న్యాయం చేయాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నది మరోసారి రుజువైందన్నారు.

2000 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. అయితే కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టు కు వెళ్లడం వల్ల అది ఆచరణ సాధ్యం కాలేదన్నారు. కానీ ఈరోజు 24 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరగడం సంతోషం గా ఉందన్నారు. అందులోనూ మాదిగలకు 6.5 రిజర్వేషన్ కల్పించడం చాలా సంతోషంగా ఉందని వారు వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణతో మిగిలిన ఉపకులాలకు ఎలాంటి నష్టం ఉండబోదని రాష్ట్రాన్ని యూనిట్గా చేసుకున్న నేపథ్యంలో అందరికీ తగిన న్యాయం జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. వర్గీకరణ అంశం ఎలాంటి ఆలస్యం లేకుండా అసెంబ్లీలో ఆమోదించడం చాలా సంతోషకర మన్నారు. మా మాదిగలంతా జీవితం అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట నడుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెరుకు తోట పవన్, హరికృష్ణ, నారాయణస్వామి, శ్రీకాంత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# మోనగిరి పుణ్యక్షేత్రంపై భూకబ్జా ఆరోపణలు

## అసత్యం - పూజారి మధు

రాప్తాడు రూరల్, మార్చి 20 ప్రభాత వార్త:హంపపురం దగ్గర ఉన్న మోనగిరి పుణ్యక్షేత్రంపై భూకబ్జా ఆరోపణలు రావడం బాధాకరమని గుడి పూజారి మధు స్పష్టం చేశారు. గడిచిన 27 సంవత్సరాల్లో తమపై ఎటువంటి ఆరోపణలు లేవని, తమ ఆశ్రమం ధార్మికంగా, చట్టబద్ధంగా, నైతికంగా నడుచుకుంటుందని తెలిపారు. 70 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, తమకు భూకబ్జాతో ఎలాంటి సంబంధం లేదని పూజారి స్పష్టంగా పేర్కొన్నారు.



తహసీల్దార్కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ఆశ్రమాధ్వర్యంలో ఉన్న భూమికి సంబంధించిన అన్ని చట్టపరమైన పత్రాలు, రికార్డులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పుడు ఆరోపణల వల్ల తమ గౌరవానికి, నైతికతకు, ఆధ్యాత్మికతకు నష్టం కలుగుతోందని, అలాగే అనవసరమైన మానసిక ఒత్తిడి పెరుగుతోందని వాపోయారు. భూసంబంధ చట్టాలను గౌరవిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ఆశ్రమం నిర్వహణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై మరింత స్పష్టత కోసం చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పూజారి మధు పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలను పరిశీలించి, నిజానిజాలను బయటపెట్టాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఆరోపణలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై రాప్తాడు తహసీల్దార్ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మోనగిరి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణాన్ని దెబ్బతీయకుండా, ధార్మికతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పూజారి మధు కోరారు.

# డ్వాక్రా సంఘాల అభ్యున్నతి కృషి చేస్తా

## రామలింగేశ్వర చౌదరి వెల్లడి

అనంతపురం, మార్చి 20, ప్రభాతవార్త బ్యూరో

డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామలింగేశ్వర చౌదరి పేర్కొన్నారు. పామిడి పట్టణం నందు ఉన్నటువంటి యూనియన్ బ్యాంక్ లో మహిళా సంఘాల మహిళల ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభివృద్ధి కృషి కోసం గురువారం ఏర్పాటు చేసిన సభలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామలింగేశ్వర చౌదరి ఫీల్డ్ ఆఫీసర్ సాగర్ మాట్లాడుతూ ఒక్కొక్క సంఘానికి 20 లక్షల వరకు మంజూరు చేస్తామని మహిళలకు చేయూతనందించడంలో యూనియన్ బ్యాంకు ముందుంటుందన్నారు. నూతన సంఘాలు లేదా యూనియన్ బ్యాంక్ లో సంఘం ఏర్పాటు చేయాలనుకుంటే తమని సంప్రదించాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మహిళా సంఘాల మహిళలు యూనియన్ బ్యాంక్ వారు మాకు అర్థమయ్యే విధంగా మాకు చేయూతనందిస్తామని భరోసా ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ రామలింగేశ్వర చౌదరి, ఫీల్డ్ ఆఫీసర్ సాగర్, శివ శంకర్, సంతోష్, దాసు నాయక్ , తేజు, హారిక, రమేష్,రామంజి , నాగరాజ్ పావని, గౌరీ ,మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

---

# గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలి!

రాప్తాడు మార్చి 20 ప్రభాతవార్త

ప్రభాతవార్త గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు నెలలుగా రా వాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని వ్యవసాయ రైతు సంఘం జిల్లా నాయకులు బాల రంగయ్య డిమాండ్ చేశారు.రాప్తాడు మండల పరిధిలోని రాప్తాడు లింగనపల్లి, బొమ్మేపర్తి తదితర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించి అనంతరం కార్మికులతో మాట్లాడారు.

మూడోసారి మోదీ అధికారంలోకి వస్తే ఉపాధి పథకాన్ని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉపాధి చట్టం నిధులను కోత విధించిందని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిందని అన్నారు. ఉపాధి పని చేసిన కూలీలకు రైతులకు పంట సబ్సిడీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.రామాంజనేయులు, సిపిఎం ప్రాంతీయ నాయకుడు పోతులయ్య రాప్తాడు మండల నాయకులు సుబ్బిరెడ్డి, అఖిల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు

# ఎస్కేయూ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలకు ఒంటి పూట తరగతులు నిర్వహించాలి

## - అధ్యాపకుల సంఘం వినతి

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం(జిసిటిఏ) ఉమ్మడి జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో గురువారం ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అనిత, రిజిస్ట్రార్ డా.ఈ. రమేష్ బాబుని, సీడీసీ డీన్ ప్రో.రామ్గోపాల్లను కలసి ఎస్కేయూ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలకు ఒంటపూట తరగతులు నిర్వహించాలని (ఉదయం 8నుండి1:30వరకు) అర్హత ఉన్న అధ్యాపకులకు పిహెచ్డి గైడ్షిప్, బోర్డ్అఫ్స్టడీస్లో సభ్యులను ప్రతి రెండు సంవత్సరాలుకు ఒకసారి పునరుద్ధరణ చేయాలని కోరుతూ సాధ్యాసాధ్యాలు గురించి విసి, రిజిస్ట్రార్లతో చర్చించారు. ఈ సందర్భంగా విసి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత పురం, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు డా. కె.శ్రీధర్, డా.కె.జయప్ప, జిల్లా కార్యదర్శి డా.యం.బాలాజీనాయక్, జిసిటిఎ జోనల్ కార్యదర్శి డా.కేశవులు, ఎస్కేయూ సెక్రటరీ డా.శివశంకర్, జిసిటిఎఎ ఉమెన్స్ సెక్రటరీ డా.శ్రీలేఖ, జిసిటిఎ నాయకులు డా.జి.రాజశేఖర్, డా.జి.చలపతి, డా.వెంకటేష్, డా.తిరుమలేష్, డా.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మార్చి 20 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. 30 రోజుల్లో 13 సచివాలయాలు, 56 గ్రామాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందని, అందులో అంగన్వాడీ కేంద్రాలు, ఎంపిపి పాఠశాలలను త్రాగునీటి సమస్యను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్, 15వ ఫైనాన్స్ నుంచి అత్యవసర నిధుల క్రింద 2.50 లక్షల రూపాయలు తాగునీటి సమస్య పరిష్కారానికి విడుదల చేసినట్లు, అలాగే శివపురంలో ఆర్డిటి ఆధ్వర్యంలో బోరు వేసి విద్యుత్ లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడటంతో మండల ప్రజా పరిషత్ నుంచి 15వ ఫైనాన్స్ నిధుల నుంచి 1.40 లక్షలు విద్యుత్ అధికారులకు చెల్లించినట్లు,నాయినవారిపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి 15వ ఫైనాన్స్ నుంచి 2.50 లక్షల నిధులను విడుదల చేసి తాగునీటి సమస్య ఏర్పడకుండా నిరంతరం మండల వ్యాప్తంగా అప్రమత్తంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.



ఎంపిడిఓ భాస్కర్

# పింఛన్ల పంపిణీ మరింత వేగవంతం

## - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మార్చి 20 ప్రభాతవార్త

ఇక నుంచి మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ మరింత వేగవంతం కానుందని, ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని శింగనమల గ్రామ సచివాలయంలో పంచాయితీ కార్యదర్శిలకు నూతన డివైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక సచివాలయ అధికారులకు మంత్ర, ఎల్1 కంపెనీకి చెందిన నూతన డివైజర్లను మంజూరు చేసిందని మండల వ్యాప్తంగా 125 డివైజరు ్ల వచ్చినట్లు అందులో ఆకులేడుకు 9, లోలూరు 4, సి.బండమీదపల్లి 8, జులా కాలువ 11, కల్లుమడి 11, పెరవలి 9, రాచేపల్లి 11, సలకం చెరువు 10, శింగనమల 11, సోదనపల్లి 10, తరిమెల 10, ఉల్లికల్లు 10, వెస్ట్ నర్సాపురం 13 పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.



డివైజర్లు పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ భాస్కర్

# అనంగన్వాడీ కార్యకర్తలకు పోషన్-బి పడాయి బి శిక్షణ

## - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, మార్చి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలు పోషన్బి, పడాయిబి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు సిడిపిఓ ఉమా శంకరమ్మ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు మంచి పోషణ, విలువలతో కూడిన విద్యను ఎలా పిల్లలకు అందించాలో తెలుపుతూ వాటికి అనుగుణంగా పిల్లల్లో శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఎదగడానికి మంచి పోషక ఆహారం, ఆరోగ్యం, సంరక్షణ, భద్రత కల్పించాలని సిడిపిఓ తెలిపారు. ఇంకా విద్యా అందించే క్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమాజం నుంచి కూడా మంచి సహకారం, ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ధనలక్ష్మి, ఉమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

# పంచాయితీలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి. గ్రేడ్ Iపంచాయితీ కార్యదర్శి శ్రీధర్రావు.

అనంతపురం రూరల్, మార్చి20ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అనంత రూరల్ పంచాయితీలోని సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండు రోజుపాటు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ గ్రామ పంచాయితీ గ్రేడ్ 1 కార్యదర్శి శ్రీధర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుకుంట పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు,చేర్పులు,మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్,పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. పంచాయితీలోని రెండు సచివాలయాల్లో 21వ తేది శుక్రవారం కోనసాగించడం జరుగుతుందని కావున ఈ అవకాశంను గ్రామ ప్రజలందరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ఆధార్ సెంటర్ను పరిశీలిస్తున్న గ్రేడ్ Iపంచాయితీ కార్యదర్శి శ్రీధర్రావు.

# ఆధార్ సెంటర్ ప్రజలందరు సద్వినియోగం చేసుకున్నారు.

## ఈఓఆర్డీ వెంకటనాయుడు,కార్యదర్శి బాబాఫక్రుద్దీన్.

అనంతపురం రూరల్,మార్చి20ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకున్నారని ఈఓఆర్డీ వెంకటనాయుడు, గ్రేడ్ 1పంచాయితీ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పరపల్లి పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు,చేర్పులు,మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్,పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు.



ఆధార్ సెంటర్ను పరిశీలిస్తున్న ఈఓఆర్డీ వెంకటనాయుడు, కార్యదర్శి బాబాఫక్రుద్దీన్.

# 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ విజయం

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

గత 30 సంవత్సరాల కాలం నుండి అలుపెరుగని పోరాటాలు చేస్తూ విజయమే అంతిమ లక్ష్యంగా పనిచేసి ఏ బి సి విజయం సాధించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్కట్ చేసి వికలాంగుల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. గురువారం అసెంబ్లీలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావులకేశవ్కి కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న దళిత ఎమ్మెల్యేలు దళిత మంత్రులు ప్రజాప్రతినిధులందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజే స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు, మాదిగ పూజమధు, ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు జగ్గులస్వతంత్ర కుమారి, జిల్లా ప్రధానకార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు విహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజుతో పాటు వికలాంగులు భారీగా పాల్గొన్నారు



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# అఖిల భారత రైతు కూలి సంఘం విలీన సంస్థల సమావేశంలో పాల్గొన్న కూడేరు కామ్రేడ్లు...

కూడేరు, మార్చి 20 ప్రభాతవార్త

మాదాల నారాయణస్వామి ప్రాంగణంలో అఖిల భారత వ్యవసాయ కూలీ సంఘాల రెండు సంస్థలు విలీనం అవుతున్నందున అనంతపురం జిల్లా అఖిల భారత రైతు కూడేరు సంఘం కమిటీ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ల ప్రభాకర్ రెడ్డి, అఖిలభారత రైతుపు లి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు, కామ్రేడ్ కృష్ణ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాయుడు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ రామంజి, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కోటంక రాజశేఖర్, ఏఐకేఎంఎస్ గార్లదిన్నె మండల కార్యదర్శి, కామ్రేడ్ సంజప్ప, కామ్రేడ్ పెద్దన్న ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ చంద్ర ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ రాజేష్ అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూడేరు, మండల కార్యదర్శి కామ్రేడ్ నాగభూషణం, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కమిటీ నాయకులతోపాటు ప్రత్యేకమైన వివిధ జిల్లాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



ఐక్య ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# పయ్యావుల బ్రదర్స్ ఆదేశాలతో ఉచిత కంటి ఆపరేషన్లు

కూడేరు, మార్చి 20 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలకు శాంతిరామ్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో మెగాఉచిత కంటివైద్య శిబిరం గురువారం కూడేరు గ్రామ పాత గ్రామపంచాయతీ కార్యాలయములో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు.. కూడేరు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిఐ రాజు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. కంటి సంబంధిత సమస్యలకు వైద్య నిపుణులచే ఉచితముగా కంటి పరీక్షలు కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో పలు గ్రామాల నుండి ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత కంటి శిబిరం వైద్యనిపుణులు మాట్లాడుతూ..ఉచితంగా కంటి పరీక్షలు శిబిరంలో కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి కళ్ళల్లో అత్యధికమైన లైన్స్ కూడా ఉచితముగా అమర్చబడుతున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కంటి ఆపరేషన్కు సంబంధించి అలాంటి వారిని గురువారం సాయంత్రం నంద్యాలకు తీసుకువెళ్లి శాంతిరామ్ కంటి ఆసుపత్రి యందు ప్యాకో సర్జరీ (లేజర్) కంటి ఆపరేషన్లు ఉచితముగా వైద్యము అందిస్తామని తెలియజేశారు.



ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న సిఐ రాజు,తెదేపా నాయకులు వైద్య సిబ్బంది.

# మత్స్య అభివృద్ధికి కలిసి కృషిచేద్దాం ఉమ్మడి అనంతపురం జిల్లా

## మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్



మత్స్యకారుల సహాకార సంఘం జిల్లా అధ్యక్షలను సన్మానిస్తున్న రాష్ట్ర కమిషనర్ రామశంకర్నాయక్,



కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నగేష్

బుక్కరాయసముద్రం మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో మత్స్య అభివృద్ధికి కలిసి కృషిచేయాలని రాష్ట్ర మత్స శాఖ కమిషనర్ రామశంకర్నాయక్,వారితోపాటు రాష్ట్ర ఆక్వాకో వైస్చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి కలసి చర్చించినట్లు రాష్ట్ర ఆఫ్ డైరెక్టర్,ఉమ్మడి అనంతపురం జిల్లా మత్సశాఖ సహాకార సంఘాల జిల్లా అధ్యక్షులు నగేష్ తెలిపారు.ఈ సందర్భంగ గురువారం విజయవాడ లోని ఫిషరీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25వ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅథితులుగా హాజరయ్యారు.ముందుగా కమిషనర్ రామశంకర్నాయక్ నగేష్ను శాలవా,బొకెలతో సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లడుతూ కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు మంచి రోజులు వచ్చాయని మత్స్యశాఖ సంపదలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచాలని చర్చించినట్లు తెలిపారు.మత్స్యకారులంతా ఐఖ్యంగా ఉండి అభివృద్ధిని సాదించుకోవాలన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉన్నాయని,ప్రభుత్వం ఇస్తున్న రాయితీ చేప పిల్లలను వదుకొని మత్స్య సంపదలో రెట్టింపు చేయాలని కోరినట్లు తెలిపారు.మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేసి వారి అభివృద్ధికి కృషిచేస్తానని నగేష్తెలిపారు.

06ATP27_06ATP27.qxd 20-03-2025 PM 11:12 Page 1



## ప్లంబర్స్ అందరికి పట్టాలు ఇవ్వాలి...!

**- సర్వే నెంబర్ 650లో జరిగిన అక్రమాలపై పటిష్టమైన విచారణ చేపట్టాలి...! - తహసీల్దార్ కార్యాలయంఎదుట సీపీఐ ధర్నా.**



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు.

**ధర్మవరం,మార్చి20(ప్రభాతవార్త)**

ధర్మవరంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 6502లో అర్హులైన ప్లంబర్ కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు.6502సర్వేనెంబరులో ప్లంబర్స్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. అక్కడ ఎవరైతే అనర్హులు ఉన్నారో వారి పట్టాలను తొలగించి అర్హులైన ప్లంబర్ కార్మికులకు న్యాయం చేయకపోతే ఈనెల 24న సోమవారం భూ ఆక్రమణ జరిగినస్థలంలో ధర్నా చేపడుతామన్నారు. 850 2లో అక్రమాలపై విచారణ చేపట్టి అనర్హులుగా తెలితే వాటిని రద్దు చేయాలని డిమాండుచేశారు. ఆనంతరం డీటీ సురేశ్ బాబు ధర్నా వద్దకు వచ్చి ఇప్పటికేకొన్నింటిని విచారించామని ఇందులో 12మాత్రమే అనర్హులుగా గుర్తించామని మిగిలిన వాటిని విచారణచేపడుతున్నామన్నారు. పూర్తీ విచారణ అనంతరం ప్లంబర్స్కు న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టిరవికుమార్, సహాయ కార్యదర్శిఎర్రం శెట్టిరమణ, చేనేత కార్మికసంఘంజిల్లా అధ్యక్షుడు పోలాలక్ష్మీనారాయణ, ప్లంబర్స్ అసోషియేషన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజ్, చిన్న పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన వైకాపా సీనియర్ నాయకుడు

**అమరాపురం మార్చి 20 ప్రభాతవార్త**



జగన్ ను కలిసిన దృశ్యం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అమరాపురం మండలంలో బసవనపల్లి గ్రామవైకాపా సీనియర్ నాయకులు వన్నూరక్క సోమనాథ్ రెడ్డి, తనయుడు రాహుల్ సాయి విజయవాడలోని తాడేపల్లిగూడెం క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు. సోమనాథ్ రెడ్డి సతీమణి దివంగత వన్నూరక్క బసవనపల్లి గ్రామం నందు ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ వైకాపా పార్టీ అభిమానిగా షర్మిల పాదయాత్రలో పాల్గొనట్లు, అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రారంభం నుండి అతని వెంటే సోమనాథ్ రెడ్డి పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్తులో మంచి గుర్తింపు వస్తుందని పార్టీ కోసం కష్టపడాలని వైకాపా అధినేత జగన్ సూచించినట్లు వైకాపా సీనియర్ నాయకుడు సోమనాథ్ రెడ్డి తెలిపారు.

## టిడ్కో ఇళ్లను పరిశీలించిన సీపీఎం నాయకులు

**ధర్మవరం,మార్చి20(ప్రభాతవార్త)**



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ధర్మవరంపట్టణ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను సీపీఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, అయూబ్ ఖాన్లు గురువారం పరిశీలించారు. ఈ ఆలకుంట్ల మారుతి, సందర్భంగా వారు మాట్లాడుతూ.....2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం లబ్దిదారులను ఎంపిక చేసి టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టింది. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఆ గృహాలను పూర్తీ చేసి లబ్దిదారులకు అందజేయలేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం లో అధికారులు, ప్రజాప్రతినిధులు గృహాల వైపు కన్నెత్తి చూడలేదన్నారు. టిడ్కో ఇళ్లను పేదలకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అయితే టిడ్కో ఇళ్ల వద్ద రోడ్డు, డ్రైనేజీ పనులు ఇంకా దారుణంగా ఉన్నాయన్నారు. ఈ ఇళ్లకు వాడిన సామాగ్రి అంతా నాసిరకంగా ఉన్నాయన్నారు. లబ్దిదారులకు అందజేయకనే గోడలు పగుళ్ల వచ్చాయన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 25న జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని, కావున సీపీఎం నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటస్వామి, నారాయణస్వామి పాల్గొన్నారు.

## పోషణ భీ పడాయి భీ పై శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓలు

**బత్తలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులలో మేధో శక్తిని పెంపొందించేందుకు అంగన్వాడీ వర్కర్లకు ఇస్తున్న రెండో విడత శిక్షణ గురువారం ప్రారంభమైంది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో మూడు రోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో చిన్నారులలో అంగన్వాడి స్థాయి నుంచి ఏ విధంగా విద్యాబుద్ధులు నేర్పించడం, వారిలో మేధోశక్తిని పెంపొందించడంపై సిఆర్పిలు శిక్షణ అందించారు. సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాశాఖఅధికారంలు సుధాకర్ నాయక్, చాముండేశ్వరిలు హాజరైనారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు దేవమణి,లలితమ్మ,బత్తలపల్లిమండలంలోనిఅంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఐదుగురిపై ఫోక్సో కేసు నమోదు

**బత్తలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**

మండలంలోని పోట్లమర్రి ఎస్సీ కాలనీ చెందిన మైనర్ బాలికను పెళ్లి చేసుకుని మోసగించిన ఐదుగురిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోట్లమర్రి ఎస్సీ కాలనీకి చెందిన బత్తల మారుతి ప్రసాద్ అనే అబ్బాయి అదే కాలనీలో ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకొని నిన్ను బాగా చూసుకుంటారని నమ్మించి తనతో పాటు బెంగళూరు కు తన స్నేహితుల సహకారంతో తీసుకుని వెళ్లి పెళ్లి చేసుకున్నాడన్నారు. బెంగళూరులో రెండు రోజులపాటు తనకు తెలిసిన వారి ఇంటిలో ఉండి మాయమాటలు చెప్పి శారీరకంగా కలిసి మైనర్ బాలికను మోసం చేసినట్లు తెలిపారు. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మారుతి ప్రసాద్, అతనికి సహకరించిన అదే కాలనీకి చెందిన సాకే జనార్ధన్, కారులో బెంగళూరుకు తీసుకుని వెళ్లిన రేగాటిపల్లి గ్రామానికి చెందిన మల్ల గుండ్ల రవితేజ, గోరంట్ల గ్రామానికి చెందిన నరేంద్ర, బెంగళూరులో అమ్మాయి అబ్బాయికి ఆశ్రమం కల్పించిన బాబు లపై ఫోక్సో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణలో తీసుకొన్న ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్ పర్యవేక్షణలో, సిబ్బంది సహాయంతో ముద్దాయిల ఆచూకీ కనుగొని అరెస్టు చేసి, రాత్రికి రాత్రి ముద్దాయిలైన మారుతి ప్రసాద్, మల్ల గుండ్ల రవితేజ, సాకే జనార్ధన్ లను ధర్మవరం కోర్టులో హాజరు పరచగా ముద్దాయిలకు 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. ఈ కేసును త్వరత గతిన చేదించిన ఎస్సై సోమశేఖర్, సిబ్బంది కాన్స్టేబుల్ సుదర్శన్ నాయుడు, అనిల్ కుమార్ ను సీఐ అభినందించారు.

## అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి....

**-టీడీపీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజుకు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి చెన్నేకొత్తపల్లి వాసుల విజ్ఞప్తి**

**- సాయం అందిస్తామని ఎంఎస్ రాజు హామీ**

**చెన్నేకొత్తపల్లి, మార్చి, 20(ప్రభాతవార్త**



టిడిపి బోర్డు ఛైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లిలో ఉన్న పురాతన శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు, ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి గురువారం,గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించాలని ఇటీవల గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నారు, మీ ఆలయ నిర్మాణం కొరకు, 1కోటి 25లక్షలతో అంచనాలు తయారుచేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొంతవరకు నిధులను.. సుమారు 20నుంచి 30శాతం నిధులు సమకూర్చుకుంటామని..మిగిలనది దేవాదాయ శాఖ, నుంచి, నిధుల కానీ లేక తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుంచి కానీ ఇవ్వాలని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె గ్రామస్థులతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఉన్న ఎంఎస్ రాజును కలిశారు. ఆలయ పునర్నిర్మాణం గురించి ఆయనకు వివరించారు. టీటీడీ ద్వారా నిధులు వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై ఎంఎస్ రాజు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ అంశాన్ని చర్చించి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి హై సెక్యూరిటీ బయోమెట్రిక్ పరికరాలు పంపిణీ

**అమరాపురం మార్చి 20 ప్రభాతవార్త**



బయోమెట్రిక్ పరికరాల దృశ్యం

మండల పరిధి లోని హేమావతి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పెన్షన్ పంపిణీ అధికారులకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పంపిణీ చేయుటలో అవకతవకలు నివారించుటకు మరియు పెన్షన్ పంపిణీ సకాలంలో సజావుగా జరిగేందుకుగాను హై సెక్యూరిటీ బయోమెట్రిక్ పరికరాలను అందజేసినట్లు గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకొని హై సెక్యూరిటీ బయో మెట్రిక్ పరికరాలను మరియు ఎల్ వన్ డివైసెస్ లను సరఫరా చేయడం చేయడం జరిగిందన్నారు. వీటిని సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పజ గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ఎంపీటీసీ ఓంకార స్వామి, ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## పేద రైతులకు,టింబక్టు కలెక్టివ్, సంస్థ, సహకారంతో స్ప్రింక్లర్స్ పంపిణి

**చెన్నేకొత్తపల్లి, మార్చి, 20(ప్రభాతవార్త**



రైతులకు ఉచితంగా స్ప్రింక్లర్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

చెన్నేకొత్తపల్లి, రొద్దం, రామగిరి, మండలాల్లోని 16 గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయం తో, తక్కువ నీరుతోపండే పంటలు, పండించాలని ఆలోచనతో, ముందుకు వచ్చిన 28 పేద రైతులకు, గురువారం టింబట్టు కలెక్టివ్ సంస్థ, చేన్నేకోతపల్లి లోని టింబక్టు కలెక్టివ్ కార్యాలయంలో సింక్లర్స్ పంపిణీ చేశారు, , ఈ సందర్భంగా, టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరి, అలాగే, బబ్లూ గంగోలి, మాట్లాడుతూ, టింబక్టు కలెక్టివ్ సంస్థ, జన చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో, రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్, ద్వారా, 16 గ్రామాల్లో ఈ కార్యక్రమం ముందుకు తీసుకోవడం జరిగిందని, ఈ 16 గ్రామాల్లో రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మరల్చి, తక్కువ నీరుతో పండే, పంటలు అయిన చిరు దాన్యాలు పండించు కోవాలని రైతులకి తెలియచేసారు.ప్రతి రైతుకు 30 పైపులు 5 గన్నులు, పంపిణీ చేశామన్నారు, ఈ కార్యక్రమంలో సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సుకన్య,అలాగే ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్, ధరణి సొసైటీ సీఈఓ రమేష్ కుమార్, ఇతర మేనేజర్స్ దుహిత గంగోలి, జయశ్రీ మహా శక్తీ సీఈఓ రమీజ, గొందిమహేష్, జబీర ఖానం , రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చెలిమి రవి, ఫార్మింగ్ కోఆర్డినేటర్ సనప్పయ్య చెలిమి కార్యక్రమ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవి లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**విడపనకల్లు మార్చి 20 ప్రభాత వార్త :**

మండలంలోని మాళాపురంలోగల కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రిన్సిపాల్ తులసి ప్రియ తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్లభర్తీకోసం బాలికలనుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్టు చెప్పారు. కేజీబీవీ లో 6 వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ బైపిసి లో 40 సీట్లు, 9 వ తరగతిలో ఒక సీటు, ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి22నుంచి ఏప్రిల్‌వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు https://apkgbv. apcfss. in . ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. సందేహాలకు 6302359871 నంబరు ను సంప్రదించాలని సూచించారు.

## కానిస్టేబుల్ పై కేసు నమోదు

**హిందూపురం డీఎస్పీ మహేష్**

**హిందూపురం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం మడకశిరలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ సహా హిందూపురం పట్టణానికి చెందిన మహిళపై కేసు నమోదు అయినట్లు హిందూపురం డిఎస్పి మహేష్ తెలిపారు. హిందూపురం పట్టణ పరిధిలోని మోడల్ కాలనీలో వ్యభిచార గృహంపై మంగళవారం రాత్రి హిందూపురం రెండవ పట్టణ సీఐ కరీం తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు పోలీసులు దాడులు నిర్వహించిన సమయంలో మడకశిరలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అక్కడ ఉన్నాడు దీంతో గురువారం ప్రభాతవార్త పత్రికలో కథనం వెలువడింది విషయం జిల్లా ఎస్పీ రత్న దృష్టికి వెళ్లడంతో ఎస్పీ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ సహా మహిళపై కేసు నమోదు చేసినట్లు హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ ప్రభాతవార్తకి తెలిపారు.

## దిగుబడి అంతంత మాత్రం ధర ఢమాల్

**వ్యాపారస్తుల చేతిలో చితికి పోతున్న పళ్ళతోటల రైతులు.**

**తాడిమర్రి మార్చి 20 (ప్రభాతవార్త)**



కలింగర (పుచ్చకాయ)సాగు చేసిన రైతు బాలకృష్ణ రెడ్డి

అత్యంత కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం అరకొరా ఉన్న నీటితో పళ్ళతోటల పెంపకమే ప్రధాన జీవన ఆధారంగా చేసుకొని వేల ఎకరాలలో చీని, కలింగర, దానిమ్మ, అరటి, బొప్పాయి తదితర పంటలను సాగు చేసిన రైతులు చేతికి వచ్చిన పంటకు కనీస మద్దతు ధర లేక ఆర్థికంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి అంతంత మాత్రం గానే ఉన్న నీటితో డ్రిప్పులు అమర్చుకొని లక్షలాది రూపాయలు అప్పులు చేసి పళ్ళతోటలపై పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పిన్నదరి గ్రామానికి చెందిన రైతు కామిరెడ్డి బాలకృష్ణారెడ్డి ఎనిమిది ఎకరాల పొలంలో డ్రిప్పులు ఏర్పాటు చేసుకుని సుమారు 7లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కలింగర,( పుచ్చకాయ) పంటను సాగుచేశారు. రాత్రింబగళ్లు కష్టపడి పంటను కంటికి రెప్పలా కాపాడుతూవచ్చారు. కష్టానికిఫలితంగా పంటనాణ్యతతో పాటుదిగుబడి ఆశాజనకంగా వచ్చింది. కానీ పంట కోతకు వచ్చిన సమయంలో ధర ఒక్కసారిగా పడిపోవడంతో రైతు బాలకృష్ణ రెడ్డి ఆశలు అడియాసలయ్యాయి. పంట కోతకు రాకముందు సుమారు 15 ,రూపాయలు ఉన్న ధర కేవలం రెండు మూడు రోజుల్లోనే 8, రూపాయలకు పడిపోవడంతో కనీసం పెట్టిన పెట్టుబడి అయిన వస్తుందో రాదో అని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చీని (బత్తాయి) పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో టన్ను చినీ కాయల దర 30, వేల రూపాయలకు పడిపోవడంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. అలాగే అరటి సాగు చేస్తున్న రైతులు 20 రోజుల కిందట 25 నుంచి 30 వేల వరకు పలికిన ధర ఉన్నట్టుండి 10 నుంచి 12 వేల రూపాయలు కూడా వ్యాపారస్తులు రావడంలేదని రైతులు వాపోతున్నారు.పరిస్థితులు ఇలాగే కొనసాగితే పళ్ళ తోటలు రైతులకు వలసలు మరియు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పళ్ళతోటల రైతులను అన్ని విధాల ఆదుకోవాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల పక్షాన నిలవాలని వేడుకుంటున్నారు.

## కుట్టు మిషన్ -శిక్షణకు మహిళలు దరఖాస్తు చేసుకోండి

**ఈ నెల 22న ఆఖరి తేది**



సచివాలయంలో కుట్టు మిషన్ శిక్షణకై మహిళలతో దరఖాస్తు చేస్తున్న తెదేపాపట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్

**పెనుకొండ మార్చి 20 ప్రభాతవార్త**

కుట్టు మిషన్ శిక్షణ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలుగుదేశం పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ కోరారు గురువారం పట్టణంలోని సచివాలయంలో అర్హులైన మహిళలచే దరఖాస్తు చేయించారు. బీసీ సంక్షేమ శాఖ ప్రకటించిన విధంగా కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రాం, ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తులను పెనుకొండ సచివాలయం లో వెల్ఫేర్ ఆఫీసర్, సచివాలయ డిజిటల్అసిస్టెంట్స్ దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా అర్హులైన వారు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 22/03/25 తేదీ వరకు వెసులుబాటు ఉందని ఈ అవకాశాల్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,నాయకులు అరుణ, లక్ష్మి దేవమ్మ,పులుగూర శ్రీనివాసులు,కురుబ నంజుండ, గోపాల్లు పాల్గొన్నారు.

## చిగతుర్పిలో పుష్కలంగా నీరు ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**గుడిబండ మార్చి 20 ప్రభాతవార్త**



కొత్త బోరు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలోని నూతన కాలనీలో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు కొత్తగా బోరు వేయించారు.ఈ క్రమంలో పుష్కలంగా నీరు లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అలాగే గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం నూతనంగా బోరువేయడానికి కృషి చేసిన ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ హరీష్ లకు చిగతుర్పి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు భోజరాజు, సర్పంచ్ శివరుద్రమ్మ హనుమంతరాయప్ప, మంజునాథ్, రంగస్వామి, రంగనాథ్,గుజ్జేరి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ఈనెల 22 నుండి ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

**ప్రిన్సిపల్ వాణిశ్రీ**

**తాడిమర్రి మార్చి 20 (ప్రభాతవార్త)**

ఈనెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు తాడిమర్రి కేజీబీవీ లో ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వాణిశ్రీ పత్రిక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 2025 2026 సంవత్సరం కు సంబంధించి ఆరవ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఒక్కొక్క క్లాస్ కి 40 సీట్లు భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.7,8,9,10 తరగతిలో ఎటువంటి ఖాళీ సీట్ల లేవు. 12వ తరగతిలో ఐదు సీట్లు ఖాళీలు ఉన్నాయి. కావున దరఖాస్తు చేసుకునేవారు ఆన్లైన్ వెబ్సైట్లో ఈనెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు బిపిఎల్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బాలికల మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించ పడుతాయి. పాఠశాలలో సీటు నియమించినట్లు విద్యార్థుల ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుందని ఎంపిక చేయబడ్డ విద్యార్థుల పేర్లు నోటీసు బోర్డులో ఉంచుతామని తెలిపారు.

## ఓపెన్ స్కూల్ అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు ఉండాలి.

**కొత్తచెరువు మార్చి 20 ప్రభాతవార్త.**

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 11 పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న ఓపెన్ స్కూల్ అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డ్ తమ వెంట తీసుకుని రావాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ లాజర్ తెలిపారు.

## మదాసి కురువలను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

**గుంతకల్లు, మార్చి 20 ప్రభాతవార్త**

మదాసి కురువ, మదారి కురువలను ఎస్‌సి జాబితాలో చేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు దేవరగుడి జగదీష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బిటి పక్కీరప్ప భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వున్న కులాల జాబితాలో 31వ సీరియల్ నెంబర్‌లో మదాసి కురువ, మదారి కురువలు ఎస్‌సి జాబితాలో చేర్చబడ్డారని, కానీ వారికి ఇప్పటిదాకా ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం జిఒ నెంబర్ 53 తెచ్చి మదాసి కురువలకు ఎస్‌సి సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమల పరచడం లేదన్నారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మదాసి కురువలు ఎస్‌సి జాబితాలో కొనసాగుతున్నారన్నారు. ఈ కులాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున అన్ని మండల కేంద్రాల్లో దీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గోవింద్, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్, మండల కార్యదర్శి రాముడాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మనం తినే ఆహారాన్ని మనమే పండించుకుందాం..!

**శిక్షణ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి**



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆత్మ పిడి మద్దిలేటి

**ఉరవకొండ మార్చి 20 ప్రభాతవార్త**

మనం తినే ఆహారాన్ని మనమే పండించుకోవడంవల్ల ఆరోగ్యకరంగా జీవించవచ్చుని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, డీఆర్సీ ఏడీఏ శైలజ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏడీఏ పద్మజ అధ్యక్షతన వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్లోని 4 మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పిడి మద్దిలేటి మాట్లాడుతూ మిద్దె తోటల పెంపకం ఆవశ్యకత గురించి పూర్తిస్థాయిలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు, మిద్దె తోటలు పెంచుకోవడంవల్ల రసాయన మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో మనం తినాల్సిన పంటలను మనమే పండించుకుని తినడం వల్ల ఆరోగ్యము,



హాజరైన నాలుగు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది

ఆదాయము రెండు కలిసి వస్తాయని అన్నారు. డీఆర్సీ ఏడిఏ శైలజ మాట్లాడుతూ ప్రతి ఆర్ఎస్కె సిబ్బంది మీమీ ఇళ్లలో మిద్దె తోటలను పెంచుతూ మీరు పని చేసే గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తూ వారి ద్వారా మిద్దె తోటలను వీలైనంత ఎక్కువగా పెట్టుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఉరవకొండ ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్ మాట్లాడుతూ పప్పుశెనగను ప్రభుత్వం కనీస మద్దతు ధర 5,650 రూపాయలకు కొంటోందని ప్రభుత్వానికి పంటను అమ్మాలనుకున్న రైతులు మీ మీ స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కొనుగోళ్లు ఏపీ మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో గుంతకల్లు, వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండ ఏవోలు విజయ కుమార్, మధుకర్ ,పెన్నయ్య, శుభకర్, ఏఈవోలు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎంను కలిసిన గుత్తి వైకాపా నేతలు

**గుత్తి, మార్చి 20 ప్రభాతవార్త**



మాజీ సిఎం జగన్‌ను కలిసిన దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం గుత్తి వైకాపా నాయకులు తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకి కృషి చేయాలని ఆయన సూచించినట్లు నాయకులు తెలిపారు. మాజీ సిఎంను కలిసిన వారిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సివి రంగారెడ్డి, పల్లేటి మధుసూదన్‌రెడ్డి, ఇవి రమణారెడ్డి, విజయ్‌రెడ్డి, తదితరులు వున్నారు.

## గ్రామాల్లో వైసిపి పార్టీని బలోపేతం చేయాలి

**వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి.**

**కనగానపల్లి మార్చి 20 ప్రభాతవార్త**



గ్రామకమిటి అధ్యక్షులను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు.

మండల పరిధి లోని మామిళ్ళపల్లి గ్రామంలో గురువారం వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ముక్తాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఓబులేసు మామిళ్ళపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వై రామకృష్ణారెడ్డి దాదులూరు చంద్రాచర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జయరాం రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైసీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులను వైసీపీ నాయకులు సన్మానించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు వైసీపీ పార్టీ ని గ్రామాలలో బలోపేతం చేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగ ముని, మాజీ సర్పంచ్ లు సూర్య శేఖర్ రెడ్డి, దాసరి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందాల్లో రైతులకు భద్రత కల్పించే చర్యలు లేవు...

### ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున

డి.హీరేహాళ్, మార్చి 20 ప్రభాతవార్త:



ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున ఫైల్‌పోటో

మండలంలోని గొడిశెలపల్లి, కదలూరు ఈ రెండు గ్రామాలలో రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో 2వేల ఎకరాలను ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని, ఇందుకు సంబంధించిన ఒప్పందాల్లో రైతులకు భద్రత లేకపోగా నష్టం చేకూర్చేలా రైతులపై భారం మోపేలా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల దగ్గర 30సంవత్సరాలు అగ్రిమెంట్ చేస్తున్నారని, అగ్రిమెంట్లో చాలా లోపాలు ఉన్నాయని, అయినా కూడా ఆ రెన్యూవబుల్ ఎనర్జీని అదనుగా చేసుకుని గొడిశెలపల్లి, కాదలూరులోని కొందరు దళారులు రైతులకు డబ్బు ఆశచూపించి ఎకరానికి రూ.ఐదు లక్షల 50వేలు తీసుకుని అందులో పర్సంటేజ్ మాట్లాడుకుని రైతుల నుంచి దళారులు ఆ భూమిని కొని మళ్లీ సోలార్ ఎనర్జీ వారికి 30సంవత్సరాలు లీజుకు ఇస్తున్నారన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందంలో భాగంగా రైతుల నుంచి తీసుకున్న భూములను బ్యాంకుల్లో తనకపెట్టి రుణం తీసుకుని ఎగ్గిడితే ఆ నష్టాన్ని రైతులు భరించాల్సి వస్తుందన్నారు. కౌలు చేస్తున్న రైతులకు కౌలు కార్డు ఇచ్చే క్రమంలో 11నెలలకు మాత్రమే గడువు ఇసూనత యజమానికి భద్రత నిచ్చే ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీల విషయంలో ఇందుకు విరుద్దంగా ఉన్నాయని, ఏకంగా 30సంవత్సరాలు ఇచ్చేందుకు అంగీకరించడం ఏమిటన్నారు. ఎకరానికి భూమిపై నెలకు రూ.5లక్షలకు మించి సంపాదించుకునే కంపెనీలు రైతులకు మాత్రం ఏడాదికి ఎకరానికి రూ.30వేలు లీజు చెల్లిస్తాం అనడం సరైనది కాదన్నారు. రైతులకు ఎకరానికి నెలకు రూ.30వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు కావున దళారుల నుంచిరైతులను కాపాడి రైతులు కోరిన మొత్తానికి భూములను ఎనర్జీ కంపెనీల వారు తీసుకొని రైతుల నుంచి తీసుకున్న భూయజమానికి అందులో ఉపాధి కల్పించాలని స్థానికంగా ఉండే వారికి ఉద్యోగం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం.

డి.హీరేహీళ్, మార్చి 20 ప్రభాతవార్త:





మృతుడు కుందిలి భీమ ఫైల్‌ఫోటో,ప్రమాదంలో పడి ఉన్న మృతదేహం.

బెంగళూరు జాతీయ రహదారి పై బైక్ ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో కుందిలి బీమ(42) అనేవ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు డి.హీరేహాళ్ మండల కేంద్రానికి చెందిన కుందిలి బీమ తన భార్యతో కలిసి గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై కర్ణాటకలోని జోగిహల్లిలో బంధువుల శుభ కార్యక్రమానికి వెళ్తుండగా ఉచ్చు మల్లప్ప దేవాలయం వద్ద లారీ ఢీ కొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కుందిలి బీమా అక్కడిక్కడే మృతి చెందగా అతని భార్య మానక్క తీవ్రంగా గాయపడిందన్నారు. మృతునికి వన్నూరుస్వామి అనే కుమారుడు, మహాలక్ష్మి అనే కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్యారంభ దశలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి...సిపిడిఓ

డి.హీరేహాళ్, మార్చి 20 ప్రభాతవార్త:



శిక్షణ ఇస్తున్న సిడిపిఓ పద్మావతి.

బాల్యారంభ దశలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాడిని అంగన్వాడీ కార్యకర్తలు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సిడిపిఓ ఏఎల్.పద్మావతి సూచించారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలో ఉన్న 57మంది అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా హాజరైన సిడిపిఓ ఏఎల్.పద్మావతి మాట్లాడుతూ ఆధార్‌శిల, నవచేతన అనే రెండు విధాలుగా శిక్షణ ఉంటుందని, ఆధార్ శిలలలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ఉండే ఐదు రకాల అభివృద్ధులను గుర్చి వివరించారు. ఈ అభివృద్దులు అన్ని అంగన్వాడీ కేంద్రంలో ఆట పాటల ద్వారా అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న భోదనా సామాగ్రిని ఉపయోగించి నిర్వహించాలని క్షుణ్ణంగా వివరించారు. పోషణ్ బీ పడాయ్ బీ కార్యక్రమాన్ని న్యూ ఢిల్లీలో 2023 మే 10వ తేదీన విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వివిధ స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బి.నాగరత్న, జి.ఈశ్వరమ్మ, ఎం.అంజినమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

రాయదుర్గం రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:

పట్టణంలోని తహాసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు అధికారి యస్.వెంకటేశ్వర్లు మరియు తహాసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలల్లో ఓటరు జాబితా నందు మార్పులు, చేర్పులు, తొలగింపులు మరియు ఇతర సమస్యల గురించి చర్చించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను క్షుణంగా పరిశీలించి, చేర్పులు, మార్పులు, తొలగింపులు చేపట్టాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, వైసీపీ, సిపిఐ, సిపిఎం, బిజెపి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న అధికారులు.

## వెంటనే ఈకేవైసీ పూర్తిచేయాలి.. తహాసీల్దార్

రాయదుర్గం రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న తహాసీల్దార్ నాగరాజు.

రాయదుర్గం పట్టణంతో పాటు మండలంలోని రేషన్ డీలర్లు, ఎండియు, కోఆర్డినేటర్లు వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేయాలని తహాసీల్దార్ నాగరాజు సూచించారు. గురువారం పట్టణంలోని తహాసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్స్ మరియు కోఆర్డీనేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-కేవైసీ సంబంధించిన లిస్టులతోపాటు విఆర్ఓ మరియు డీలర్లు తక్షణమే రేషన్ కార్డులో పెండింగ్‌లో ఉన్న వారికి ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 31వ తేదీ వరకు గడువుతు ఉందని, ఆలోపు పూర్తి చేయకపోతే వచ్చే నెల ఈ-కేవైసీ పూర్తి కాని యూనిట్లకు బియ్యం రావని ఆయన పేర్కొన్నారు. కావున వెంటనే ఈ-కేవైసీని పూర్తిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు, కోఆర్డీనేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకుడు బిఎం.నాదల్.

రాయదుర్గం, మార్చి 20 ప్రభాతవార్త:



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిఎం నాదల్.

పట్టణంలోని అఖిలభారత చిరంజీవి యువత గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా అభిమానులు ఆధ్వర్యంలో నేతాజీ రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బిఎం.నాదల్, ప్రెసిడెంట్ హరికృష్ణ, డిటి గౌతమ్ మొదటి రోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండ ప్రభావం ఎక్కువగా ఉందని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదన్నారు. ఎండల ప్రభావానికి గురి కావడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. గ్లూకోస్, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. శరీరం డిహైడ్రేషన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపల్లెలో రోడ్లపైనే మురుగునీరు పట్టించుకోని అధికారులు

బ్రహ్మసముద్రం, మార్చి 20 ప్రభాతవార్త



రోడ్లపై నిలిచిన మురుగునీరు

మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామము నందు రోడ్లపై మురికి నీటి ప్రవహిస్తూ వాహనదారులకు పాదచారులకు ఇబ్బందిగా మారిన మురుగు నీరు సంబందిత ఆదికారులకు మాత్రం ఇవేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు .ప్రజలు రొడ్లగుండా మురికి నీటిలో వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు అనారోగ్యాల పాలవుతున్నారు.సర్పంచ్ మాత్రం ఇవేమీ పట్టన ట్టు ఉంటున్నాడు వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై ప్రజల నుండి విమర్శలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మురికినీటి ప్రవాహాలను ఆపి ప్రజలు అనారోగ్యం మరియు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రపతి భవనం నుంచి హస్తకళాకారుడికి ఆహ్వానం...!

ధర్మవరం,మార్చి20 (ప్రభాతవార్త)



చిప్పల చంద్రశేఖర్

ధర్మవరం పట్టణానికి చెందిన చిప్పలచంద్రశేఖర్ కు రాష్ట్రపతి భవనం నుంచి ఆహ్వానం అందింది.ఈ సందర్భంగా చిప్పల చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి ప్రోత్సాహం కల్పించుటకు అల్రాక్రిటీ ఎక్స్పో 2025 డ్యూరింగ్ ది పర్ ఫెస్టో భాగంగా చేతి కళాకారుల ప్రదర్శన కోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఎక్స్పో నిర్వహణకు ఆహ్వానం వచ్చిం దన్నారు.దేశ రాజధానిలో హస్తకళల ప్రత్యేతను తెలియజేయడానికి ఇదొక గొప్పఅవకాశమన్నారు.

## వేసవిలో జరిగే అనర్థాలపై జాగ్రత్త వహించండి

అమరాపురం మార్చి 20 ప్రభాతవార్త



గ్యాస్ సిబ్బందికి అవగాహన దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ సాయి దుర్గ హెచ్.పీ గ్యాస్ కార్యాలయం నందు గురువారం హెచ్పీసీఎల్ జిల్లా స్థాయి అధికారులు గంగాధర్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్యాస్ డెలివరీ బాయ్స్ మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్పిసిఎల్ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయడం మరియు నిలువ ఉంచడం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వాహనంలో గ్యాస్ సిలిండర్ లను తీసుకెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మరియు వేసవిలో జరిగే అనర్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పాటించాల్సిన నియమ నిబంధనలను మేనేజర్ కర్ణాకర్, శ్రీధర్ సమక్షంలో జూమ్ మీటింగ్ ద్వారా సిబ్బంది నాగరాజు, పృథ్వి, డ్రైవర్లు రమేష్ ,తిప్పేస్వామి, మంజు తదితరులు అవగాహన కల్పించారు.

## పోషణ్ భీ పద్దై భీ కార్యక్రమం పై శిక్షణ

కంబదూరు, మార్చ్ 20, ప్రభాతవార్త



అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కల్పిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశపు భవనంలో గురువారం పోషణ్ భీ పద్దై భీ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జ్ సిడిపిఓ రాధమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరేళ్లలోపు పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ,పోషకాహారం మరియు బాల్య విద్యను అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పద్మజ, లక్ష్మీదేవి ,సుశీల, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై రైతు సంఘాల ఆందోళన

### - మెమొరాండం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం

విడపనకల్లు మార్చి 20 ప్రభాత వార్త :



మెమోరాండం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మండలంలో ఉపాధిహామీ పనుల నిర్వహణపై నిర్లక్ష్యం కొనసాగుతుండడంతో రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఉండబండ గ్రామ సచివాలయంలో అధికారులకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వెంకటేశులు మాట్లాడుతూ, మండలవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను సరైన విధంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం మొత్తం మండలంలో కేవలం రెండు గ్రామాల్లో మాత్రమే 100 మందికి ఉపాధి కల్పించారని, ఇది అత్యంత దుర్మార్గమని వ్యాఖ్యానించారు. మండలాన్ని అధికారికంగా కరువు మండలంగా ప్రకటించినప్పటికీ, ఉపాధి హామీ కింద 100 రోజులు పూర్తి చేసుకున్న కార్డుదారులకు అదనంగా 50 రోజులు కల్పించాల్సిన అవకాశం ఉండగా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రతి జాబ్ కార్డుకు 150 రోజులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మజ్జిగ, నీడకోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్, పనిముట్లు (గడ్డపార, పారా, గంప, గుణపం) వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు తక్షణమే చెల్లించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధించి డిజిటల్ ఆపరేటర్ సతీష్‌కు అధికారికంగా అర్జీ అందజేశారు. ఉపాధి హామీ కూలీల శ్రమను గౌరవించి, వారికి అవసరమైన అవకాశాలు, సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

## మడకశిర నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి!

### నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం

అమరాపురం మార్చి 20 ప్రభాతవార్త



వైకాపా అధ్యక్షుడు జగన్ తోసమావేశమైన దృశ్యం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల తర్వాత మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్తతో పాటు జడ్పిటిసిలు ఎంపీపీలు ముఖ్య నాయకులతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడలో ప్రత్యేక సమావేశమై పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశన చేసినట్లు సమాచారం. మడకశిర నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి హెచ్ బి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, రంగే గౌడ్, మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ వీర క్యాతరాయప్ప, రొల్ల జడ్పిటిసి అనంతరాజు, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ నారాయణ గౌడ్, భాస్కర్ తదితరులు తోపాటు మడకశిర నియోజకవర్గానికి చెందిన దాదాపు 30 మంది దాకా నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో సత్యసాయి జిల్లాపార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ సమక్షంలో ప్రత్యేకం గా సమావేశమై పార్టీ బలోపేతంపై చర్చించినట్లు సమాచారం. అధికారంలో వైకాపా ఉన్న సమయంలో కూడా నియోజకవర్గంలో ముఖ్య నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా నాయకుల తీరు కొనసాగింది. దీనిపై కొందరు నాయకులు అసంతృప్తి గళాన్ని జగన్ వద్ద ఉంచినట్లు విశ్వాసనీవర్గాల సమాచారం. అయితే దీనిపై జగన్ నాయకులకు ఏకతాటిపై ఉండాలని పార్టీకి భవిష్యత్తు ఉందని వచ్చేది తమ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ పార్టీకోసం ఐకమత్యంగా పనిచేయాలని సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. జగన్ చేసిన దిశ నిర్దేశన ఎంతవరకు వైకాపా ముఖ్య నియోజకవర్గ నాయకులు అమలుచేస్తారో, గ్రామస్థాయి నుండి పార్టీ శ్రేణులను ఏ విధంగా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తారో వేచి చూడాలి అని వైకాపా శ్రేణులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా వైకాపా అధినేత జగన్ ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మరియు తనయుడు స్వామి దినేష్ లు కూడా ప్రత్యేకంగా కలిసినట్లు సమాచారం.

## బత్తలపల్లిలో రక్తహీనత, వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

సత్యసాయి జిల్లా వైద్యం మార్చి 20 ప్రభాతవార్త



వడదెబ్బ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి మండలం బత్తలపల్లి ప్రాథమిక పాఠశాలలో రక్తహీనత (అనీమియా), వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రక్తహీనత నివారణ కోసం ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు.రక్తహీనత కారణంగా శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయి తగ్గడం వలన ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుందని, ఇది శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడంలో కీలకమని ఆరోగ్య అధికారులు విద్యార్థులకు వివరించారు. రక్తహీనత లక్షణాలు తలనొప్పి, నిద్రలేమి, జ్ఞాపకశక్తి తగ్గడం, అలసట, గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరితిత్తి సమస్యలు, చర్మంలో మార్పులు, పాదాల వాపు వంటి వాటిగా ఉంటాయని తెలిపారు. రక్తహీనత నుంచి రక్షణ పొందడానికి పౌష్టికాహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వడదెబ్బ నుండి రక్షణ కోసం మధ్యాహ్నపు వేళల్లో అవసరమైతేనే బయటకు వెళ్లాలని, కాటన్ దుస్తులు ధరించాలి, ప్రయాణాల్లో చెప్పులు, గొడుగు, తాగునీరు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే తరచుగా నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం, బయట అందుబాటులో ఉండే కలుషిత ఆహారం, చల్లని రంగు పానీయాలను తీసుకోవద్దని తెలిపారు. తాజా కూరగాయలు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరం చల్లబడుతుందని వివరించారు.ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నాగేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి పతి, ఆరోగ్య కార్యకర్త రాధ, ఎం.ఎల్.హెచ్.పి సత్యమ్మ, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### అవగాహన కార్యక్రమంలో యుపిఎస్ సీఐ బి.మహానంది



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యుపిఎస్ సీఐ బి.మహానంది

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలను అలవాటు చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉరవకొండ యుపిఎస్ సీఐ బి.మహానంది సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల వినియోగంవల్ల కలిగే దుష్ప్రభావాలపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా కళాశాల ఉప ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సీఐ బి.మహానంది మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకంవల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండే సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయని అంతేకాదు నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సైబర్ మోసాలపట్ల అవగాహన ముఖ్యమని పలు సైబర్ మోసాల గురించి చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్. బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, ఆంగ్ల అధ్యాపకులు నారాయణస్వామి, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, ప్రభాకర్, సీతారాం గుప్తా ,నాగేందర్ రెడ్డి ,రామాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్న నర్మదానంద స్వామీజీ

### శక్తి పీఠాల దర్శనార్థం కొరకు ఇప్పటివరకు 17 వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్న నర్మదానంద స్వామీజీ

కంబదూరు, మార్చి 20, ప్రభాతవార్త



మల్లేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

పశ్చిమ బెంగాల్ కు చెందిన నర్మదానంద అనే స్వామీజీ తన ఆధ్యాత్మిక గురువు ఆదేశాల మేరకు భారతదేశంలోని 42 శక్తిపీఠాలను దర్శించుకునేందుకు మధ్యప్రదేశ్ నుంచి గుజరాత్ వరకు చేపడుతున్న పాదయాత్రలో భాగంగా మార్గమధ్యలో గురువారం కంబదూరు మల్లేశ్వర స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కంబదూరు హిందూ దైవ సేవకుల సంఘం తరువున ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఇప్పటివరకు మూడు సంవత్సరాల నాలుగు నెలలు పాటు 18 రాష్ట్రాలు దాటుతూ దాదాపు 17 వేల కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసినట్లు తెలియజేశారు. 38శక్తిపీఠాలను దర్శించుకున్నానని మిగిలిన మూడు రాష్ట్రాల్లో 4శక్తి పీఠాలు జోగిలాంబిక, మహాలక్ష్మి, దుర్గ శక్తిపీఠం మహారాష్ట్ర, గుజరాత్ అంబాజీ శక్తిపీఠాలను దర్శించుకోవాల్సి ఉందని చెప్పారు. తాను చేస్తున్న పాదయాత్రకు దైవ సంకల్పం తోడుగా ఉందని నర్మదానంద స్వామీజీ నమ్ముతున్నట్లు వెల్లడించారు. గురువారం రాత్రి కంబదూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో బసచేసి శుక్రవారం పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు స్వామీజీ తెలిపారు.

## ఆధార్ శీలా కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

### అవగాహన కల్పించిన సిడిపిఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బి. ఎన్.శ్రీదేవి

పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ లోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం అంగనవాడీ కార్యకర్తలకు నవచేతన, ఆధార్ శీలా కార్యక్రమాలపై శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ 6 సంవత్సరాల కంటే తక్కువ వయసుగల చిన్నారుల అభివృద్ధిని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పే విధానం, శ్యామ్ మ్యామ్, పిల్లల పెరుగుదల, సూక్ష్మ పోషక లోపాలు, పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతులు, మానసిక ఆరోగ్య స్థితిగతులు మెరుగుపరచడంపై కులంకుశంగా వివరించారు. శిక్షణా కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజమ్మ, విజయ కుమారి, రబియా, తిరుపాల్ బాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించిన మీసేవ కేంద్రాల నిర్వహకులు

### మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొస్తామన్న ప్రకటనపై హర్షం

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చిత్రపటాలకు మీసేవ కేంద్రం నిర్వాహకులు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. మీసేవ కేంద్రాలకు గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తీసివేసిన సర్వీసులను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించడంపై రాష్ట్ర మీసేవ సంఘం ఆదేశాల మేరకు ఉరవకొండలో మీసేవ ఆపరేటర్లు ర్యాలీ నిర్వహించి స్థానిక క్లాక్ టవర్ కూడలిలో క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల మీసేవ కేంద్రాల ఆపరేటర్లు వై.కుమార్ స్వామి, అనిల్ ,పవన్, బద్రి, దావూద్, అంజి తనకల్లు మండల ఆపరేటర్లు నాగరాజు, సాదిక్ వజ్రకరూరు మండల ఆపరేటర్లు జిలాన్, శ్రీనివాసులు గౌడ్, కూడేరు మండలఆపరేటర్లు మూర్తి, హేమ తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

